A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 135 శుక్రవారం డిసెంబర్ 08- 2023 పేజీలు 4. వేల :4 /

# ఇండియాలో ప్రవేశించిన చైనా అంతు చిక్కని వ్యాధి

## -ఢిల్లీ ఎయిమ్స్‌లో ఏడు కేసులు.



ఆంధ్ర ప్రగతి ఢిల్లీ డిసెంబర్ 07:
కరోనా మహమ్మారి నుంచి తేరుకునేలోగా మరోసారి చైనా నుంచి మరో అంతు చిక్కని వ్యాధి బయలుదేరిన విషయం తెలిసిందే. చిన్నారుల్ని టార్గెట్ చేస్తున్న ఈ వ్యాధి పట్ల ఎంత జాగ్రత్తగా ఉన్నా ఊహించిందే జరిగింది. ఈ బ్యాక్టీరియా ఇండియాలో వచ్చేసింది. దేశ రాజధానిలో ఇప్పుడు ఏడు కేసులు గుర్తించడం కలకలం రేపుతోంది. చైనాలో కరోనా తరువాత మరో అంతు చిక్కని వ్యాధి ప్రారంభమైంది. ముఖ్యంగా చిన్నారుల్ని ఈ వ్యాధి టార్గెట్ చేస్తోంది. చైనా ఆసుపత్రుల్లో ఈ కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతో ఇతర దేశాలు అప్రమత్తమయ్యాయి. ఈ వ్యాధి బారిన పడిన చిన్నారుల్లో న్యుమోనియా వంటి లక్షణాలు కన్పించసాగాయి. అధిక జ్వరం, ఊపిరితిత్తుల్లో స్వెల్లింగ్ అనేవి ప్రధాన లక్షణాలుగా ఉన్నాయని వైద్యులు గుర్తించారు. చైనాలో ఆసుపత్రులు ఈ వ్యాధి బారిన పడిన చిన్నారులతో నిండిపోతున్నాయనే వార్తలు కలకలం రేపాయి. ఈ వ్యాధికి కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. మైకో ప్లాస్మా న్యుమోనియాగా గుర్తించారు. బ్యాక్టీరియా కారణంగా వస్తుందని తెలిసింది. ఇప్పుడీ వ్యాధి దేశ రాజధాని ఢిల్లీలో ప్రవేశించడం ఆందోళన కల్గిస్తోంది.


# రేవంత్ రెడ్డి అనే నేను

హైదరాబాద్: తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై.. రేవంత్‌రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.
ఆయనతో పాటు మరో 11 మంది నాయకులు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలో 2006లో మిడ్జెల్ జెడ్పీటీసీగా ఎన్నికై తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరారు. 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఎంఎల్‌సీగా గెలిచారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి శాసనసభకు టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లోనూ మళ్లీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రేవంత్ రెడ్డి 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఓటమి పాలైనా.. మరసటి ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలుపొందారు. 2021లో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎంపికై 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి సీఎం పదవిని చేపట్టారు



## సీఎంగా రేవంత్ రెడ్డి సక్సెస్ అవ్వాలి

### - చంద్రబాబు



తెలుగుదేశం పార్టీతో తెలంగాణ నూతన సీఎం రేవంత్ రెడ్డి గతానుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టీడీపీ అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా రేవంత్ రెడ్డి గుర్తింపు పొందారు. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో ఆ బంధం వీడింది. టీడీపీకి రాజీనామా చేసిన రేవంత్ రెడ్డి 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదిగి, నేడు సీఎం పదవిని అధిష్ఠించారు. ఈ నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. తన ట్వీట్ లో ఎనుముల రేవంత్ రెడ్డి గారు అంటూ గౌరవంగా సంబోధించారు. "తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డి గారికి అభినందనలు. తన పదవీకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో రేవంత్ రెడ్డి విజయవంతం కావాలని కోరుకుంటున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.



# నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త..

## -. గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ, ఆ పై విద్యారత కలిగిన వారు ఉద్యోగాలకు అర్హులు. కొత్త సిలబస్ ప్రకారం గ్రూప్ 2 పరీక్షలు ఉంటాయని ఏపీపీఎస్సీ తెలిపింది. మొత్తం 897 ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. 331 ఎగ్జిక్యూటివ్, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి. ఈ నెల 21వ తేదీ నుంచి జనవరి 10 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. గ్రూప్ 2 ఉద్యోగాలకు స్క్రీనింగ్ పరీక్ష ఫిబ్రవరి 25న నిర్వహించనున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులను ఏపీపీఎస్సీ నిర్ణయించిన నిష్పత్తి ఆధారంగా మెయిన్స్‌కు షార్ట్ లిస్ట్ చేస్తారు. మెయిన్ పరీక్షలను ఆ తర్వాత ప్రకటిస్తారు. మెయిన్ రాత పరీక్ష మెరిట్ ఆధారంగా అభ్యర్థులకు కంప్యూటర్ ప్రొఫిషియన్స్ పరీక్ష నిర్వహిస్తారు. స్క్రీనింగ్ పరీక్ష, మెయిన్ పరీక్ష రెండూ ఆఫ్ లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు.



# అలా నన్ను పిలవద్దు

## - పీఎం మోదీ

న్యూఢిల్లీ:
'మోదీజీ', 'ఆదరణీయ' వంటి గౌరవ సూచకమైన పదాలను ఉపయోగించి తనను సంబోధించవద్దని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ పార్టీ ఎంపీలకు కోరారు.
గురువారం నిర్వహించన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఇంత పెద్ద బీజేపీ పార్టీలో తాను కూడా ఓ చిన్న కార్యకర్తనని అన్నారు. అయితే తనను పిలిచే క్రమంలో పేరు ముందు, వెనక గౌరవ సూచక పదాలు ఉపయోగించవద్దని అన్నారు. దేశ ప్రజల దృష్టిలో తాను వారి కుటుంబ సభ్యుల్లో ఒకరినని పేర్కొన్నారు. తనను సంబోధించే క్రమంలో 'శ్రీ, ఆదరణీయ' వంటి అనే గౌరవ సూచకమైన పదాలు దేశ ప్రజలకు తనకు మధ్య దూరం పెంచినట్లు అవుతుందని చెప్పారు. ప్రజలు తనను కూడా మీఅందరిలో ఒకడిగానే చూస్తారని పేర్కొన్నారు. ఇక ఇటీవల మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో బీజేపీ ఘన విజయం సాధించడంలో.. బృందంగా అందరి సమృష్టి కృషి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు.

# అగ్రదేశాల కంటే మన ఆర్థిక వ్యవస్థ భేష్

## - నిర్మలా సీతారామన్

భారత్ వేగంగా ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్న దేశంగా కొనసాగుతోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థల జాబితాలో మూడు, నాలుగు స్థానాల్లో ఉన్న జపాన్, జర్మనీ దేశాలు కూడా నేల చూపులు చూస్తున్న తరుణంలో భారత్ ఐదో స్థానంలో దృఢంగా కొనసాగుతోందని చెప్పారు. ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలు పతనం దిశగా పయనిస్తున్న నేపథ్యంలోనూ మన దేశ ఆర్థిక వ్యవస్థ మరింత విస్తరిస్తోందని తెలిపారు. పార్లమెంటులో ఆర్థిక అంశాలపై చర్చ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడారు. 7 పాయింట్లకు పైబడిన భారత్ అభివృద్ధి రేటు అమోఘం అని పేర్కొన్నారు. రెండో త్రైమాసికంలో భారత్ అభివృద్ధి 7.6 శాతం అని, ఇప్పటికిప్పుడు ప్రపంచంలో ఇది అత్యధికం అని వెల్లడించారు. ఏప్రిల్-జూన్ మాసాల త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని తెలిపారు. అన్ని అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్ల కొనుగోళ్ల సూచికలతో పోల్చి చూస్తే, భారత్ ఎంతో మెరుగ్గా ఉందని నిర్మలా సీతారామన్ వివరించారు. అమెరికా, యూరప్, కెనడా, ఆస్ట్రేలియా, చైనా తదితర మార్కెట్ల కొనుగోళ్ల సూచీలు అనిశ్చితికర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని, కానీ భారత్ మాత్రం సుస్థిర అభివృద్ధితో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

# సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

## -గవర్నర్



సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని ఆకాక్షించారు గవర్నర్ అబ్దుల్ నజీర్.. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలని ప్రజలందరికీ తెలియజెప్పడానికే ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం అన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ పథకాలు అందించడమే ఈ యాత్ర లక్ష్యం.. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలపై అందరికీ అవగాహన కల్పించడంకోసం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతోందన్నారు.
ఆయుష్మాన్ భారత్ యోజన, పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్ క్రెడిట్, పీఎం పోషణ్, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన, పీఎం ఉజ్వల్ యోజ్ రోజ్ గార్ మేళా.. ఇలా కీలక సంక్షేమ పథకాలని కేంద్రం అందిస్తోందన్నారు గవర్నర్ అబ్దుల్ నజీర్.. ప్రజల అవసరాలని గుర్తించి వాటిని నెరవేర్చడమే ప్రభుత్వాల లక్ష్యం అన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలని అందించడంలో ముందుంది.. మహిళాభివృద్ధికి ప్రధానమంత్రి మహిళా కిసాన్ డ్రోన్ కేంద్ర కార్యక్రమాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకి 15 వేల డ్రోన్ లు అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ కెమెరాల వినియోగంపై మహిళలకి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు గవర్నర్ అబ్దుల్ నజీర్.. వచ్చే 25 సంవత్సరాలలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే 25 ఏళ్ల కాలం భారత దేశానికి అమృతకాలం అన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కలిసి పాల్గొంటేనే ఈ కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్..

# మిషన్ జిఈఆర్ 100 శాతం సర్వేపై మనస్ఫూర్తితో ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.

**-5-18 సంవత్సరాల పిల్లలందరూ విద్యాసంస్థల్లోనే ఉండాలి.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 07:
మిషన్ జిఈఆర్ 100 శాతం సర్వేలో భాగంగా బడి ఈడు పిల్లలందరూ బయట ఉండకుండా పాఠశాలల్లోనే వుండేలా సంబంధిత అధికారులు మనస్ఫూర్తితో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సూచించారు. గురువారం కలెక్టరేట్లోనే వైఎస్ఆర్ సెంటినరీ హాలులో మిషన్ జిఈఆర్ 100 శాతం సర్వేపై జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, పాఠశాల హెడ్మాస్టర్లు, సిఆర్పిలు తదితరులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే 100 శాతం పూర్తయిన తొలి జిల్లాగా నంద్యాల జిల్లా దేశంలో నమోదయిందని... ఈ మేరకు చిన్న చిన్న కారణాల వల్ల దీర్ఘకాలంగా బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు పంపేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బడి పిల్లలు ఏ ఒక్కరు బడి బయట ఉండకుండా పక్కా కార్యాచరణ ప్రణాళికతో బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పిస్తున్నారని ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తే జిఈఆర్ 100 శాతం సర్వే విజయవంతమై దేశంలోనే తొలి జిల్లాగా పేరొస్తుందన్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో 5-18 సంవత్సరాల పిల్లలందరూ ఏదో ఒక విద్యాసంస్థల్లో ఖచ్చితంగా ఉండేలా నిరంతరాయంగా చర్యలు తీసుకె9వాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలు, వలరనబుల్ ఏరియాల్లో డ్రాపవుట్స్ వున్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు.
సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో జిఈఆర్ సర్వే కూడ ఒక సూచికని సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఏ ఒక్క పిల్లవాణ్ణి బడి బయట వుండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, కార్మిక సంఘాలు, మైనింగ్ తదితర అన్ని సెక్టార్లతో సమావేశం నిర్వహించి మోటివేట్ చేశామన్నారు. సచివాలయ పరిధిలోని వాలంటీర్ల బృందాలు అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించారని... వీటిని పరివేక్షించేందుకు జిల్లాధికారులను నియమించి బడి బయట ఉన్న పిల్లలను జల్లెడ పెట్టి పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. పాఠశాలల్లో నమోదు కాని పిల్లలను వెంటనే నమోదు చేయించి జగనన్న విద్యా కానుక కిట్లు, అమ్మఒడి తదితర పథకాలను కూడా వర్తింప చేస్తున్నామన్నారు.
అనంతరం మండలాలకు నియమించిన జిల్లా స్పెషల్ అధికారులు తమ అనుభవాలను పాఠశాల హెడ్ మాస్టర్ లతో పంచుకొని చేపట్టాల్సిన అంశాలపై విశదీకరించారు



# ఉన్నతి - మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు జీవనోపాధి.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 07:
మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు "ఉన్నతి-మహిళా శక్తి" పథకం కింద మహిళా లబ్ధిదారులకు ఆటోలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్నతి - మహిళాశక్తి పథకం కింద ఆటోలను పంపిణీ చేసి.... జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలు ఆటో ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఉన్నతి - మహిళాశక్తి పథకం కింద తొలివిడతలో ఎస్సి మరియు ఎస్టీ నిరుపేద మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరం వడ్డీ లేని రుణాల ద్వారా 9 మంది మహిళలకు ఆటోలు మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. వెలుగోడు, అవుకు మండలాల మహిళల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు ఉన్నతి కార్యక్రమం కింద ఆటోలు పంపిణీ చేశామని... లబ్ధిదారుల సబ్సిడీ వాటా పోను మిగిలిన మొత్తానికి ప్రతినెల తేలిక వాయిదా పద్ధతుల ప్రకారం 48 నెలల పాటు చెల్లించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో మరి కొంతమంది ఔత్సాహిక మహిళా లబ్ధిదారులకు ఆటో యూనిట్ల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోలు మరియు లబ్ధిదారులు తప్పనిసరిగా బీమా చేయించాలన్నారు. ఉన్నతి పథకం కింద అందించిన ఆటోలను లబ్ధిదారులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు లబ్ధిదారుని ఆటోలో ఎక్కి ఆవరణలో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఏపిడీలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్ ప్రభుత్వ లక్ష్యం. -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07:
బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డితెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం సాయత్రం 188 వరోజు 12 వార్డు శ్రీదేవి నగర్ లో వార్డు ఇంచర్జ్ గోపాల్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, విస్తృతంగా పర్యటించారు వార్డులో ప్రతి గడపకు వచ్చిన సంక్షేమ పథకాలు వివరించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పంపించిన కరపత్రాలను లబ్ధిదారులకు అందించారు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్ళినా ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న పథకాలు కొనసాగాలంటే మరో సారి వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు వంద శాతం అమలు చేశారని చెప్పారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేసిన



అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు, విమర్శలకు దిగారని అన్నారు. వారి విమర్శలను తిప్పికొట్టాలన్నారు నంద్యాల నియోజకవర్గంలో కరోనా సమయంలో ఒక్క టీడీపీ నాయకుడు కూడా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వారి ఇళ్ళకే పరిమితమయ్యారని ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల మంచి కోసం వారి ఆరోగ్యం కోసం ప్రతిరోజు ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ నంద్యాల నియోజకవర్గాన్ని కాపాడుకున్నామన్నారు ప్రజలకు మంచి చేసే వారిని ఎన్నుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్,



నంద్యాల మూడవ పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ,కౌన్సిలర్స్ కలం భాష,షాధిక్ బాషా, మజీద్, కోఆప్షన్ సభ్యులు సలాంముల్లా, పడకండ్ల సుబ్రహ్మణ్యం ,వైసీపీ నాయకులు కుమ్మరి రాముడు, డాక్టర్ ఎన్ ఎం డి రఫీ ,వార్డు వైసిపి నాయకులు కైప రామకృష్ణారెడ్డి, తిరుపాల్రెడ్డి, కంభం శ్రీనివాసులు, నాగేశ్వరరెడ్డి, గంగుల జనార్ధన్ రెడ్డి ,హమ్మద్ హుస్సేన్, రవి ఆచారి, అమృత రాజ్, సోమశేఖర్ రెడ్డి, రహంతుల్లా లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, గన్ని కరీం ,సందీప్, షారుక్ ,మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు

# వార్డు వార్డులో అభివృద్ధి, సంక్షేమం... జగనన్న పాలనలోనే సాధ్యం.

**-ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి**





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07:
ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు నడుస్తుందని, ప్రతి వార్డు సచివాలయం పరిదిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను లబ్ధి దారుల ప్రత్యక్షంగా పారదర్శకంగా అందుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 36వ వార్డు సచివాలయం పరిదిలో వార్డుకు పోదాం కార్యక్రమం కౌన్సిలర్ నాగిని రవి సింగా రెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం గురించి, అలాగే వార్డు పరిదిలో లబ్ధిదారులకు అందిన పథకాల నగదు వివరాలను తెలియజేయ జేశారు.ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ... ఏ ప్రభుత్వము ప్రజలకు అందించని సంక్షేమ పథకాలను, వైయస్ఆర్ ప్రభుత్వంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ముందుకు నడిపిస్తున్నాడని తెలిపారు. నవరత్నాలను సచివాలయ వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి చేరువ ఏవిధంగా ప్రణాళికను రూపొందించి ప్రతి కుటుంబానికి మంచి జరగాలన్న ఉద్దేశంతో పరిపాలన సాగిస్తున్నారని రానున్న ఎన్నికల్లో సీఎం గా మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ దాల్ మిల్అమీర్, వార్డు వైసిపి నాయకులు విజయశ్వర రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, వెంకట్ రెడ్డి 36వ వార్డు కన్వీనర్ పూర్ణమ్మ లోహిత్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీరాములు, ఆలమూరు రవి, రాజు, పుల్లయ్య సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు

# మిర్చి రైతులను దోచుకోవడానికి మిర్చి మార్కెట్ యార్డ్ ఏర్పాటు.


ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07: మిర్చి రైతులను దోచుకుని దాచుకొనడానికి నంద్యాల మిర్చి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగింది పేద మధ్యతరగతి రైతుల శ్రేయస్ కోసం కాదని ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలుస్తుంది గుంటూరులో ఒక రేటు ఉంటే నంద్యాలలో అంతకన్నా తక్కువ రేటు ఉండడం ఇక్కడ ఉన్న దళారులు అధికారులు సంబంధిత అధికార పార్టీ నాయకులు కలిసి మిర్చి రైతులను దోచుకోవడము చేస్తే రాబోయే రోజుల్లో జగన్ ప్రభుత్వాన్ని దోచుకోగా తప్పదు ఇప్పటికైనా గమనించి వారికి మద్దతు ధర ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలి. నంద్యాల వాస్తవంగా అయితే మార్కెట్ యార్డులలో రైతు పండించిన వాణిజ్య పంటలన్నిటిని ప్రభుత్వం కొనుగోలు చేయించి న్యాయం చేయడం కోసమే మార్కెట్ యార్లు కానీ అందుకు విరుద్ధంగా జరుగుచున్నవి సరైన సమయంలో అధికారులు రైతులకు డబ్బులు చెల్లించకపోవడం వీటిని ఆసరా చేసుకొని మధ్య దళారులు వ్యాపార వర్గాలు దోచుకుని లావు పడుతున్నారు. వీటిని అరికట్టలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఉదాహరణ గమనిస్తే అనంతపూర్ జిల్లాలో వైసీపీ నాయకుడు రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి 15 కోట్లు రూపాయలు ఇవ్వకుండా పరారీ అయినాడు అటువంటి నంద్యాల ఆర్లగడ్డలో గతంలో జరిగినది. అయినా అధికార పార్టీ నాయకుల్లో చలనం లేదు రైతులు ఆగ్రహిస్తే మీ ప్రభుత్వాలు కూలక తప్పదని తెలియజేస్తున్నాం. టిడిపి వారు కూడా ఇటువంటి విషయాల్లో ముందుండి పోరాడకుండా పదవుల కోసం సీట్ల కోసం ఆరాటపడుతున్నారు రైతు సురేష్ కోసం కృషి



చేయడం లేదని, నంద్యాల మిర్చి రైతులు వారి బాధలు చూస్తే అర్థమవుతుంది మేల్కొనండి పోరాడండి ప్రభుత్వం దిగిరాక తప్పదు న్యాయం జరగక తప్పదని తెలియజేసిన ఆవ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి

# నల్లమల ఘాట్ రోడ్లో బోల్తా పడ్డ లారీ క్లీనర్ మృతి.

ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 07:
నంద్యాల గిద్దలూరు రహదారిలోని నల్లమల ఘాట్ రోడ్లో దొరబాబు మలుపు వద్ద అదుపుతప్పి లారీ బోల్తా పడింది. క్లీనర్ మృతి చెందినట్లు మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు డ్రైవర్ ఖాజా హుస్సేన్ కి గాయాలవడంతో చికిత్స నిమిత్తం సమీపంలోని స్థానిక వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు గిద్దలూరు వైపు నుండి నంద్యాల వైపు ఐరన్ లోడుతో వస్తున్న లారీ బోల్తా పడిన సంఘటనలో గాయపడిన డ్రైవర్ పాణ్యం గ్రామానికి చెందిన అన్నారు .క్లీనర్ సుబ్రమణ్యం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు మహానంది ఎస్సై తెలిపారు. మృతునిది కూడా పాణ్యం గ్రామమని మృతునికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.



# నా సంతకము నా మాతృ భాషలోనే అనే కార్యక్రమం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07:
నంద్యాల మండలంలోని అయ్యాలురు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాధమికొన్నత ఉర్దూ పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ ఆధ్వర్యంలో" స్వతంత్ర సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా భారతదేశ భాషల ఉత్సవాల వేడుకలో భాగంగా "" నా సంతకము నా మాతృ భాషలో"" అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం ఆమోదించిన భారత దేశము లోని 22 భాషలకు సంబంధించిన పదాల పలకరింపు అనే అంశం పై అవగాహన కల్పించారు. మరియు భారత దేశ పలు రాష్ట్రాల లో గల వస్త్ర అలంకరణ పై విద్యార్థులు చేసిన పలు కార్యక్రమాలు మరియు, భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను, నృత్యాల ను విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ .. స్వతంత్ర సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శనలు మనసు కు ఆహ్లాదం కలిగించేసీదని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనె మొదటి సారిగా ఒక మంచి కార్యక్రమం "భారత దేశ భాషల ఉత్సవాలు" మన ఉర్దూ పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అల్ మదద్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి నిర్వహించాలని కోరారు. తదనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆకుమల్ల రహీమ్, ప్రజ స్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక బాధ్యుడు భీష్మ చేతుల మీదుగా వక్రూత, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మోమెంటోస్ , ప్రశంస పత్రాలు అందజేశారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆకుమల్లా రహీమ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు నజీర్ అహ్మద్, కలిముల్లాహ, షబానా పర్వీన్, అఖిల భాను, నాసిర, హాజీర, లత, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ రకాల ఆకులు, పువ్వులపై ఫోటో ఎగ్జిబిషన్.



ఆంధ్ర ప్రగతి బనగానపల్లె డిసెంబర్ 07:
బనగానపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను వివిధ రకాల మొక్కలు పువ్వులపై ఎగ్జిబిషన్ నిర్వహించారు. వృక్షశాస్త్రం విభాగం అధ్యాపకురాలు వసుంధరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎగ్జిబిషన్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బాబునాథ్ ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ బడే సాహెబ్ ప్రారంభించారు. వృక్షశాస్త్రం విద్యార్థులు సొంతంగా తయారుచేసిన మొక్కలు పువ్వుల చిత్ర ప్రదర్శన ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆకులు పువ్వుల విశిష్టతపై క్షుణ్ణంగా వివరించడం జరిగింది.వృక్షశాస అధ్యాపకురాలు వసుంధరమ్మ మాట్లాడుతూ పువ్వులు జీవనశైలికి ఎంతగానో ఉపయోగపడతాయని మందారం పువ్వు రక్తపోటు తగ్గించడంలో సహాయపడే టీకాలలో మందారం విరివిగా ఉపయోగిస్తారని, వివిధ రకాల పువ్వులు ఆయుర్వేద ఔషధాల్లో చర్మవ్యాధులు, గాయాలు మరియు పూతలు వంటి వివిధ రోగాలకు ఉపయోగిస్తారు.అదేవిధంగా ఆకుల వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. వివిధ రకాల ఆకులు వంటల్లో ఉపయోగిస్తామని జామ ఆకుల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి విటమిన్ సి, ఎ మరియు పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటాయి, ఇవి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సూర్యనారాయణ రెడ్డి,రామకృష్ణ,కౌసల్య, ఉమామహేశ్వర్ రెడ్డి,నాగరాజు,రవికుమార్,రామన్న,వహీదా, సయ్యద్, హెర్బేరియం కీపర్ హాఫిజ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# విరాళాల సేకరణలో పాల్గొన్న ప్రకాశం ఎన్ సి సి విద్యార్థులు

ఒంగోలు, :జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మరియు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి క్యాడెట్ల. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలులో జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం ఎన్.సి.సి విద్యార్థులు. యుద్ధంలో మరణించిన, శాశ్వత అంగవైకల్యం కలిగిన మాజీ సైనికులు, ప్రస్తుతం సైన్యంలో సేవలందిస్తున్న సైనికులు మరియు వారి కుటుంబాల యొక్క పునరావాసం మరియు వారి సంక్షేమం కోసం, మీ వంతు స్వచ్ఛందంగా విరాళాలు అందించి సైనికులకు మేమున్నామని భరోసా కల్పించాలని ఆశిస్తూ స్వచ్ఛంద విరాళాల సేకరణ కార్య క్రమంలో పాల్గొనడం హర్షదాయకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థులకు ఉన్ని దుప్పట్లు పంపిణీ.

తర్లుపాడు. డిసెంబర్ 7.
మండల కేంద్రమైన తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు శీతాకాలం చలి తీవ్రత దృష్ట్యా రూ.4,500 విలువగల ఉన్ని దుప్పట్లను మరియు ?4,500 విలువగల లో దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి నెల అవసరాలు మేరకు పార్టీ సామాగ్రి, కాస్మోటిక్ మరియు వారికి నిత్యావసర సామాగ్రిలను అందజేస్తూ, విద్యార్థుల శ్రేయస్సు సహాయపడుతున్న బిగ్ హెల్ప్ సంస్థ సేవలకు విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ గోసు శ్రీనివాసులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.చంద్రశేఖర్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొని బిగ్ హెల్ప్ సంస్థ వారికి అభినందనలు తెలిపారు.

# వికశిత్ భారత్ సంకల్ప యాత్ర....

వెలుగోడు, : భారతదేశ ప్రధానమంత్రి మాన్యశ్రీ నరేంద్ర మోదీ గారి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే సంక్షేమ పథకాలు ఈ మోతుకూరు, మాధవరం గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ కార్డులు, పంపిణీ చేయడం జరిగింది. మరియు పంటల నీటి మందులను ఉపయోగించే డ్రోన్ పరికరాన్ని ప్రజలకు చూపించి అవగాహన కలిగించడం జరిగింది. మరియు భారతదేశ%శీ% అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.
ఈ కార్యక్రమం వెలుగోడు మండల ప్రజా పరిషత్. %జూ=ణ% అనంత శయన గారి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, కేంద్ర ప్రభుత్వం తరఫున నంద్యాల జిల్లా. మైక్ కోఆర్డినేటర్ ,చింతా నాగేశ్వరరావు పాల్గొన్నారు




# టీడీపీ - జనసేనల ప్రభుత్వం రావడం ఖాయం.

## - జనసేన నేత ఇరిగేల ప్రతాప్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ డిసెంబర్ 07:
నంద్యాల జిల్లా శిరివెళ్ళ మండల కేంద్రంలో స్థానిక జనసేన నాయకుల ఆధ్వర్యంలో " భవిష్యత్ ష్యూరిటీ - ఇది బాబు పవన్ ల గ్యారంటీ "అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగేలా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిరివెళ్ళ మండలంలో ఆయన నాయకులతో కలిసి పర్యటిస్తూ ఇంటింటికి తిరుగుతూ రాబోయే 2024 ఎన్నికల్లో టీడీపీ - జనసేన ల ప్రభుత్వం వస్తే ప్రజలకు ఏ విధంగా ఉపయోగకరంగా ఉంటుందని అలాగే కరపత్రాలలోని అమలు చేసే పథకాలను వివరించారు.అలాగే ప్రజలతో మమేకమై వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తామన్నారు.జనసేన నేత ఇరిగేలా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలను ఇన్ని సమస్యలకు గురి చేస్తున్న సైకో జగన్ కు ప్రజలు ఏపీ నుంచి బై..బై.. చెప్పే టైమ్ దగ్గర్లోనే ఉందని , టీడీపీ - జనసేన పార్టీల వైపే ఉన్నారని ఈ సారి 2024 లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ లో టీడీపీ - జనసేన ల ప్రభుత్వం రావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ పసుల నరేంద్ర , నాయకులు పెసర వాయి చాంద్ బాషా , ఆలమూరు గౌస్ , పెసరవాయి గౌస్ , చావిడి విశ్వనాథ్ , గాజుల ఖుద్దుస్ , ఆచారి తరుణ్ , పఠాన్ ఇబ్రహీం , జబీబుల్లా , నాగరాజు , తేజనాథ్ , మధు , జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.




# జీవో నెంబర్ 512 రద్దు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07:
భూ హక్కు చట్టడానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ 512ను రద్దు చేయాలని భూ హక్కు చట్టం యాక్ట్ 27న రద్దు చేయాలని నంద్యాలలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ దగ్గర్నుంచి శ్రీనివాస్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారంగా ఏర్పడి ధర్నా నిర్వహించడం. జరిగింది వెంటనే ప్రభుత్వం వీటన్నిటిపై స్పందించి ప్రజలకు వ్యతిరేకంగా కొత్త భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జయకృష్ణ ,,జనరల్ సెక్రెటరీ ప్రతాపరెడ్డి ,,ట్రెజరర్ ఖాద్రి,, స్పోర్ట్స్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి,, సీనియర్ అడ్వకేట్ రామచంద్రారావు,, బుల్లెద్దుల రవి స్వరూపు, శ్రీనివాసులు, రామచంద్రుడు ,బాలహాజీ , పాణ్యంపుల్లయ్య ,చంద్రశేఖర్ ,శ్రీకాంత్, సుధాకర్ సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# తమ్మడపల్లెలో పల్లెకు పోదాం కార్యక్రమం .



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 07:
మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని సచివాలయల యందు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శివ నాగజ్యోతి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# వరి పంటకోత ప్రయోగం తనిఖీ.

## -మండల వ్యవసాయ శాఖ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 07:
మహానంది మండలం సీతారామపురం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకం, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి పంటలో పంట కోత నిర్వహిస్తున్న ఈ పంటకోత ప్రయోగాన్ని గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి బి .నాగేశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు మహేశ్వరమ్మ పొలంలో 25 చదరపు మీటర్ల లో పంట కోత ప్రయోగం చేయగా, 19 కేజీల 600 గ్రాములు రావడం వచ్చిందని, ఎకరాకు 3,175 కేజీలు రావడం జరిగిందని. ఎకరాకు 40 బస్తాల పైనే వచ్చే అవకాశం ఉన్నదని, నిర్ధారణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ పంట కోత ప్రయోగాలలో ఒక గ్రామంలోని నాలుగు ప్రయోగాలలో వచ్చిన దిగుబడుల సరాసరి ఆధారంగా పంట బీమా ను ప్రభుత్వం వారు నిర్ణయించడం జరుగుతుందని, ఈ ఖరీఫ్ సీజన్లో అన్ని గ్రామాలలో కూడా వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఇన్సూరెన్స్ అధికారి అరుణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్, తలార్లు, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 07:
నంద్యాల పట్టణంలో మున్సిపాలిటీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిన బసవయ్య కుటుంబానికి 5 లక్షల రూపాయలు అనారోగ్యంతో చనిపోయిన తులసిరాం కుటుంబానికి రెండు లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షుల తోట మద్దులు,జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, భాస్కరాచారి, నాయకులు రామకృష్ణ,, నాగేశ్వరరావు, తెలిపారు. ముందుగా చనిపోయిన కుటుంబాలకు మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, కమిషనర్ గ రవిచంద్ర రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, వైస్ చైర్మన్ ల చేతుల మీదుగా చనిపోయిన కార్మికుల కుటుంబాలకు చెక్కును పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉండాలని వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి మరణించిన కుటుంబానికి ఎక్స్గ్రేషియాను ప్రకటించాలని సిఐటియు ఆధ్వర్యంలో గౌరవనీయులైన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నీ సిఐటియు బృందం తో కలిసి యూనియన్ నాయకులు కోరగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కౌన్సిల్లో ఆమోదం పొంది కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ఇచ్చినటువంటి ఎక్స్గ్రేషియాను చెక్ రూపంలో పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కుటుంబానికి అన్ని విధాలుగా వర్తించే బెనిఫిట్స్ సౌకర్యాలను ఇస్తామని ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు.





# గ్రీన్ పట్టులో అందాల దివి

బిగ్ బాస్ నుంచి వచ్చి స్టార్ సెలబ్రెటీ హోదను దక్కించుకున్న ముద్దుగుమ్మల్లో దివి ముందు ఉంటారు అనడంలో సందేహం లేదు.


వీడియో : గ్రీన్ పట్టులో అందాల దివి తెలుగు బిగ్ బాస్ ఎంతో మంది ముద్దుగుమ్మలను ప్రేక్షకులకు పరిచయం చేసింది అనడంలో సందేహం లేదు. పెద్దగా గుర్తింపు లేని ముద్దుగుమ్మలు బిగ్ బాస్ లో అడుగు పెట్టడంతో ఒక్కసారిగా సోషల్ మీడియాలో పాపులారిటీని సొంతం చేసుకుంటూ ఉన్నారు. బిగ్ బాస్ లో కనిపించిన వారు చాలా మంది ఇప్పుడు సోషల్ మీడియాలో హీరోయిన్ రేంజ్ స్టార్ డమ్ తో అభిమానించబడుతున్నారు. బిగ్ బాస్ నుంచి వచ్చి స్టార్ సెలబ్రెటీ హోదను దక్కించుకున్న ముద్దుగుమ్మల్లో దివి ముందు ఉంటారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ ఫీచర్స్ ఫుల్ గా ఉండే దివి కి తెలుగు అమ్మాయి అనే ఒక ట్యాగ్ కారణంగా పెద్ద ఆఫర్లు రావడం లేదు. కానీ సోషల్ మీడియాలో ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉంది.

తన ఫాలోవర్స్ ని, నెటిజన్లను ఎప్పటికప్పుడు అలరించేందుకు గాను ముద్దుగుమ్మ దివి తన అందాలను ప్రదర్శిస్తూనే ఉంటుంది. హద్దులు మీరకుండా దివి చేసే అందాల షో ఎప్పుడూ కూడా వైరల్ అవుతూ ఉంటుంది. చీర కట్టులో.. మోడ్రన్ డ్రెస్ లో ఎలాగైనా కూడా దివి అందం అదరహో అన్నట్లుగా ఉంటుందని టాక్.

తాజాగా గ్రీన్ పట్టు చీర కట్టులో దివి ఫోటో షూట్ పిక్స్ వైరల్ అయ్యాయి. తాజాగా ఆ ఫోటో షూట్ కి సంబంధించిన వీడియోను ఆమె షేర్ చేసింది. ఫోటోలతో పాటు వీడియో కూడా అంతకు మించి అన్నట్లుగా ఉందంటూ, మొత్తానికి ఈ గ్రీన్ పట్టులో దివి చాలా అందంగా ఉందంటూ మరోసారి నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు

# ఆ వెతుకులాట..ఎదురు చూపు ఎవరి కోసమో!

బాలీవుడ్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ న్ స్టా సెన్సేషన్ తెలిసిందే. ఎలాంటి డిజైనర్ లో నైనా శామా సెగలు పుట్టించాల్సిందే. బాలీవుడ్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ న్ స్టా సెన్సేషన్ తెలిసిందే. ఎలాంటి డిజైనర్ లో నైనా శామా సెగలు పుట్టించాల్సిందే. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి అంటుంది. హీటెక్కించే ఘాటు ఫోజుల్లో కిక్కు ఏమాత్తం తగ్గదు. డిజైనర్ దుస్తులేసినా..చీర కట్టినా షామా అందాలకి తిరుగుండదు. మిగతా భామల నుంచి పోటీ తట్టుకునేందుకు అందుకు తగ్గట్టే మౌల్డ్ అవుతుంది. ఈ మధ్య కాలంలో ఆ వేడి మరింత రెట్టింపు చేసినట్లు కనిపిస్తుంది. తాజాగా అమ్మడు ఖాతా లో మరో కొత్త భంగిమ చూపరులను ఆకర్షిస్తుంది. ఇదిగో ఇక్కడిలా వంగపువ్వు రంగు ఔట్ ఫిట్ లో సెగలు పుట్టిస్తోంది. అమ్మడు అందాలన్నిఆవిష్కరించిన నవ్య భంగిమకి కుర్రకారంతా ఫిదా అవ్వాల్సిందే. నడ్డి వంచి ఎవరి కోసం వెతుకులాట..ఎదురు చూపులు చూస్తోంది. ఈ భంగిమ షామాని మరింత వైవిధ్యంగా హైలైట్ చేస్తోంది. షామా అలా చేయెత్తి చూస్తుంటే? ఆ ఎదురు చూపు నా కోసమేనా అనిపించక మానపదు. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ ఫోటోని ఉద్దేశించి షామా ఇలా రాసుకొచ్చింది. నేను ఎవరిని వెతుకుతున్నానో ఇప్పుడైనా ఆలోచిస్తున్నారా? మిస్టరీని వెలికితీసేందుకు రేపటి రీల్ కోసం వేచి ఉండండి అంటూ పోస్ట్ చేసింది. అంటే దీనికి కొనసాగింపుగా ఇదే సిరీస్ నుంచి అమ్మడు మరికొన్ని వైవిధ్యమైన భంగమల్ని వదలబోతుంది? అన్న విషయం అర్దమవుతుంది. నటవృత్తి పరంగా శామ్ ఇంకా వెనుకబడే ఉంది. ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మన్ ది డెడ్లీ పార్ట్ బస్తీ %దూమ్ ధడాకా కాంట్రాక్ట్ సెక్సాహోలిక్ లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన బైపాస్ రోడ్ రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది. అప్పటి నుంచి కొత్త అవకాశాలేవి అందుకోలేదు. సోషల్ మీడియా వేదికగా గ్లామర్ అప్పీరియన్స్ తప్ప ఇంత వరకూ కొత్త ఛాన్స్ అందుకుంది లేదు. మరి తాజా ప్రయత్నాలేవైనా ఛాన్సులు తెచ్చి పెడతాయా? అన్నది చూడాలి.





# శర్మా సిస్టర్‌లో ఏం జోష్ బాస్

శర్మా సిస్టర్ నా? మజాకా అనిపించే ఫోజుల్ తో నెట్టింట షేక్ ఆడించేస్తుంది. శర్మా సిస్టర్స్ అంటే ఇన్ స్టాలో ఓ సంచలనం. అక్కాచెల్లి( నేహా శర్మ -ఐశా శర్మ) ఎవరికి వారు సింగిల్ గా వచ్చినా.. కలి సొచ్చినా! అక్కడ ప్రకంపలను తప్పనిసరి. ఇన్ స్టా హీటెక్కాల్సిందే. ఆరేంజ్ లో అందాల ఆరోబోతతో అగ్గిరాజేస్తుంటారు. ఇక ఐశా శర్మ అయితే అక్కను మించిన చెల్లి అనిపిస్తుంది. ఎలాంటి దుస్తుల్లోనైనా తనదైన మార్క్ పడాల్సిందే అంటుంది. శర్మా సిస్టర్ నా? మజాకా అనిపించే ఫోజుల్ తో నెట్టింట షేక్ ఆడించేస్తుంది. తాజాగా శర్మా సిస్టర్ తనలో జోష్ ని మరోసారి చూపించింది. ఎయిర్ పోర్ట్ లో అమ్మడు తనదైన మార్క్ కవ్విం పుతో సిబ్బందిని ఆకట్టుకుంది. ఇదిగో ఇక్కడిలా ఎయిర్ పోర్టు ఎంట్రీ ఇలా చిలకలా నవ్వు తూ ..తనలో ఎనర్జిని ..జోష్ ని చూపిస్తూ...క్యాజువల్ వాక్ లో వావ్ అనిపించింది. బ్యాక్ గ్రౌండ్ మెహరాషీ మాషె ల్లా అంటూ అంతే ఎనర్జీని రెట్టింపు చేస్తూ ఓ హిందీ సాంగ్ వీడియో నెటి జనుల్ని ఆకట్టుకుం టుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఐశా జోష్ కి అంతా ఫిదా అవుతున్నారు. ఎయిర్ పోర్ట్ లో ఆ ఎనర్జీ ఏంటి? అమ్మడు! ఓవైపు కెమెరాకి ఫోజులు..మరోవైపు కుర్రాళ్లకి నవ్వులు....ఇంకోవైపు సిబ్బందిని ఆకర్షించడం అన్ని ఒకేసారి పూర్తిచేసేసింది. అమ్మడిలో ఇదో రేర్ క్వాలిటీ. నేహా శర్మ నుంచి ఐశ్వాని ఈ ఒక్క క్వాలిటీ సపరేట్ చేస్తుందనొచ్చు. ఎక్కడైనా ఐశా శర్మ ఇదే ఉత్సాహాన్ని చూపిస్తుంటుంది. కెరీర్ పరంగా బాలీవుడ్ ప్రయత్నాలు విఫలమవుతున్నప్పటికీ ఏమాత్రం డిజప్పాయింట్ కాకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ముఖంపై ఆ చిరునవ్వుని మాత్రం చెరగనివ్వడం లేదు. ఇన్ స్టాలో వీడియోలు మాత్రం ఎప్పటికప్పుడు పోస్ట్ చేస్తూనే ఉంది. రేస్ లో గెలవాలంటే? కావాల్సింది ఛాన్సులు కాదు. కమిట్ మెంట్ తో కూడిన పని మాత్రమేనని చాటి చెబుతుంది. ఇన్ స్టాలో ఫేమస్ అవ్వాలనుకున్న భామలకు ఇనిస్పేరేషన్ గానూ నిలుస్తుంది

# స్టైలిష్ లుక్ లో సమంత స్టన్నింగ్ గ్లామర్!



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్య సినిమాలకు బ్రేక్ ఇచ్చి ఇతర కార్యక్రమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్య సినిమాలకు బ్రేక్ ఇచ్చి ఇతర కార్యక్రమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఖుషి మూవీ తర్వాత సినిమాల నుంచి విరామం తీసుకున్న సమంత కొన్ని రోజులపాటు వెకేషన్ వెళ్లొచ్చింది. అప్పటినుంచి సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటూ తన ప్రతి మూమెంట్ ని అభిమానులతో షేర్ చేసుకుంటూ వస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత సోషల్ మీడియాలో షేర్ చేసిన కొన్ని పిక్స్ నెటిజన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. 'ఏకమ్' పేరుతో సమంత ప్రీ స్కూల్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. తన ఫ్రెండ్ శిల్పారెడ్డి తో కలిసి సమంత ఈ ప్రీస్కూల్ ని మొదలుపెట్టింది. తాజాగా ఈ ప్రీస్కూల్ ని సందర్శించింది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ ఫోటోల్లో చిన్నారులతో సరదాగా చిల్ అవుతూ కనిపించింది. అంతేకాకుండా ఇందులో మరోసారి తన సిగ్నేచర్ ఫ్యాషన్ లుక్ ని మైంటైన్ చేసింది. ఈ ఫోటోల్లో సమంత స్టైలిష్ బ్లూ కలర్ బ్లేజర్, చిక్ డెనిమ్, ట్రెండీ గాగుల్స్ ధరించి తన క్యూట్ స్మైల్ తో ఆకట్టుకుంది. ప్రస్తుతం సమంత షేర్ చేసిన ఈ పిక్స్ నెట్టింట ఫ్యాన్స్ తో పాటూ నెటిజన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ పిక్స్ చూసిన ఫ్యాన్స్ సమంత స్టైలిష్ లుక్ అదుర్స్, సమంత క్యూట్ స్మైల్ అదిరిపోయింది, బ్లేజర్ లో సమంత మరింత బ్యూటిఫుల్ గా ఉందంటూ.. కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కాగా 2020 లో సమంత తన ఫ్రెండ్స్, ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి, ఎడ్యుకేషనిస్ట్ ముక్తా ఖురానాతో కలిసి 'ఏక్కం' ప్రీ-స్కూళ్లను జూబ్లీహిల్స్‌లో ప్రారంభించింది. విద్యా విధానంలో సరికొత్త ఆవిష్కరణ, నైపుణ్యాన్ని తీసుకురావాలనే ఉద్ధేశంతో ఈ ప్రీ-స్కూల్ ఏర్పాటు చేసినట్లు సమంత తెలిపింది. దీంతోపాటు 'సాకీ' అనే దుస్తుల బ్రాండ్ ని కూడా రన్ చేస్తోంది సమంత. రీసెంట్ గా న్యూట్రివేటివ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి కొత్త వ్యాపారాన్ని స్టార్ట్ చేసింది. అలా సినిమాలతో పాటు వివిధ రకాల వ్యాపారాల్లోనూ రాణిస్తూ మల్టీ టాలెంటెడ్ ఉమెన్ గా పేరు తెచ్చుకుంది. ఇక చివరగా విజయ్ దేవరకొండ సరసన ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సమంత. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. కానీ సినిమాలో విజయ్ - సమంత కెమిస్ట్రీ, సాంగ్స్ కి ఆడియన్స్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ తర్వాత సమంత 'సిటాడేల్' అనే వెబ్ సిరీస్ చేసింది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ కానుంది

# ప్రభాస్ సినిమాలో ఆ బోల్డ్ పాప..

ఇక ఒక్క మంచి సక్సెస్ పడితే మాత్రం ఏకంగా ఫ్యాన్ ఇండియా హీరోలతో అవకాశాలు అందుకునే లక్కు కూడా ఉంటుంది. కొత్తగా వచ్చే హీరోయిన్స్ కు ఎప్పుడు కూడా సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు మెండుగా ఉంటాయి. గ్లామర్ కు తోడు కాస్త టాలెంట్ తో మెప్పిస్తే చాలు చాలా వేగంగా అవకాశాలు వస్తూ ఉంటాయి. ఇక ఒక్క మంచి సక్సెస్ పడితే మాత్రం ఏకంగా ఫ్యాన్ ఇండియా హీరోలతో అవకాశాలు అందుకునే లక్కు కూడా ఉంటుంది. అయితే ఇప్పుడు ప్రభాస్ లాంటి హీరోలకు కూడా హీరోయిన్స్ దొరకడం కాస్త కష్టంగానే మారింది. ప్రస్తుతం ఉన్న సీనియర్ హీరోయిన్స్ రొటీన్ అయిపోయారు అనే కారణం చేత దర్శక నిర్మాతలు పెద్దగా వారి వైపు చూడడం లేదు. ఇక ఇదివరకే కొంతమంది ఫామ్ లో ఉన్న బ్యూటీలతో ప్రభాస్ సినిమాలు చేసేసాడు. ఇక రాబోయే భవిష్యత్తు ప్రాజెక్టుల కు హీరోయిన్స్ ను సెలెక్ట్ చేయడం పెద్ద టాస్క్ గా మారింది. ఇక ప్రభాస్ ప్రస్తుతం ప్రభాస్ మారుతి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు అలాగే ప్రాజెక్టు కల్కి సినిమా కూడా షూటింగ్ దశలో ఉంది. ఈ రెండు సినిమాలలో హీరోయిన్స్ ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. అయితే ఇంకా హీరోయిన్స్ పిక్స్ కానీ ప్రాజెక్టులో ఉన్నాయి. అందులో హను రాఘవపూడి ప్రాజెక్టు తోపాటు సందీప్ రెడ్డి స్పిరిట్ కూడా ఉంది. ఇక హను సినిమాపై అఫీషియల్ గా క్లారిటీ అయితే ఇవ్వలేదు. కానీ స్పిరిట్ ను మాత్రం ఏడాది క్రితమే అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. అయితే ఈ సినిమాలో దర్శకుడు సందీప్ రెడ్డివంగా ఒక హీరోయిన్ను సెలెక్ట్ చేసుకునే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఆమె మరెవరో కాదు. త్రిప్తి దిమ్రీ అని తెలుస్తోంది. అమ్మడు యానిమల్ సినిమాలో జోయా అనే క్యారెక్టర్ లో కనిపించిన విషయం తెలిసిందే. త్రిప్తి దిమ్రీ, రణబీర్ కపూర్ తో రొమాంటిక్ సన్నివేశాలలో నటించిన విధానం అందరినీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇక తన క్యూట్ గ్లామర్ తో సోషల్ మీడియాలో కూడా బాగా వైరల్ అవుతుంది. అయితే ఈ బ్యూటీని స్పిరిట్ సినిమాలో ఒక ప్రత్యేకమైన పాత్ర కోసం సందీప్ రెడ్డి ఎంచుకునే అవకాశం ఉన్నట్లుగా టాక్ అయితే వినిపిస్తోంది. కానీ మెయిన్ హీరోయిన్ మాత్రం మరొకరు అని కూడా కథనాలు వెలువడుతున్నాయి. ఒకవేళ అమ్మడికి నిజంగానే అవకాశం వస్తే మాత్రం కెరియర్ కు చాలా ప్లస్ అవుతుంది. ఇక ప్రస్తుతం అయితే త్రిప్తి దిమ్రీ బాలీవుడ్ లోనే రెండు సినిమాలు చేస్తోంది

